క్లుప్తంగా

నియామకపత్రాలు అందజేత



నియామక పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఇటీవల ఎంపికైన ముగ్గురు అంగన్‌వాడీ కేంద్రాల హెల్పర్లకు పాతపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రెడ్డి శాంతి నియామక పత్రాలను బుధవారం అందజేశారు. కొత్తూరు మండలం నీలకంఠాపురం అంగన్‌వాడీ కేంద్రం హెల్పర్‌గా శ్రీలత, కురిగాం అంగన్‌వాడీ కేంద్రం-1 హెల్పర్‌గా సావిత్రి, హిరమండలం నౌగూడ అంగన్‌వాడీ కేంద్రం హెల్పర్‌గా రోజాలకు నియామక పత్రాలను అందించారు. కార్యక్రమములో సీడీపీవో విమలకుమారి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, మండల కార్యదర్శి మఠం పూర్ణ, గార రాజులు నాయుడు, సేపాన అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వలసల నివారణకే ఉపాధి పనులు

ఆమదాలవలస రూరల్: గ్రామాల్లో వలసల నివారణకు ఉపాధి హామీ పనులు ఉపయోగపడతాయని బెలమాం సర్పంచ్ కణుగుల కిషోర్ తెలిపారు. గ్రామంలో బుధవారం ఉపాధి హామీ గ్రామ సభ నిర్వహించారు. రైతుల ప్రయోజనాలకు అనువైన పనులు చేయడం జరుగుతుందని వెల్లడించారు. సమావేశంలో ఉపాధి ఏపీవో లక్ష్మీనరసమ్మ, సచివాలయ సిబ్బంది, వేతనదారులు పాల్గొన్నారు.

అమ్మకానికి సిద్ధంగా టార్పలిన్లు

ఎల్.ఎన్.పేట: మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో టార్పలిన్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయని ఏవో పైడి లతశ్రీ బుధవారం తెలియజేశారు. గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు ఇప్పటికే కొందరి రైతుల వద్ద నుంచి టార్పలిన్లు కోసం పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు. వారంతా రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి నగదు చెల్లించి తీసుకోవాలని సూచించారు. తురకపేట, కరకవలస తదితర రైతు భరోసా కేంద్రాల్లో సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

20 మద్యం బాటిళ్లు స్వాధీనం

పాతపట్నం: పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధి శ్రేయ లాడ్జి ముందు జాతీయ రాహదారిపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఈబీ) దాడుల్లో 20 ఒడిశా మద్యం బాటిళ్లు, కారు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం మామిడివలస గ్రామానికి చెందిన రావాడ దుర్గప్రసాద్ 20 ఒడిశా మద్యం బాటిళ్లను తన కారులో ఒడిశా నుంచి తీసుకొస్తుండగా పట్టుకున్నారు. కారు సీజ్ చేసి, అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వై.లక్ష్మనాయుడు, ఎస్ఐ దస్తగిరి వెల్లడించారు.

హుండీ ఆదాయం రూ.6.64 లక్షలు



ఆలయంలో హుండీ ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం

పాతపట్నం: ఉత్కలాంధ్రుల ఆరాధ్య దైవం నీలమణి దుర్గ అమ్మవారి హుండీ కానుకల ద్వారా రూ.6,64,551 ఆదాయం లభించిందని ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు, ఈవో టి.వాసుదేవరావులు బుధవారం తెలిపారు. 32 రోజులకు ఈ ఆదాయం వచ్చిందన్నారు. ఆలయ హుండీని బుధవారం ఉదయం లెక్కించామని, శ్రీముఖలింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కార్యనిర్వహణాధికారి పి.ప్రభాకర్ పర్యవేక్షించారన్నారు. లెక్కింపులో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉండాలి

కొత్తూరు: పంటకోత ప్రయోగాలు పాదర్శకంగా ఉండాలని ప్రకృతి వ్యవసాయం జిల్లా అడిషనల్ డీపీఎం ధనుంజయరావు అన్నారు. కొత్తూరు ఎంఎంఎస్ కార్యాలయంలో మండలంలోని ప్రకృతి వ్యవసాయం సిబ్బందికి వరి పంటకోత ప్రయోగాలపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. పంట కోత ప్రయోగాలపై పంటల బీమా పథకం అధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

మత్స్య సంపద పురోగతికి పెద్దపీట

మెళియాపుట్టి: మత్స్య సంపద పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే గిరిజనులకు శతశాతం రాయితీపై చేప పిల్లలను అందిస్తోందని మండల వైస్ ఎంపీపీ ఆదినాయుడు అన్నారు. బుధవారం పరశురాం సచివాలయంలో సీతంపేట ఐటీడీఏ ద్వారా అందిస్తున్న చేప పిల్లలను పలువురు గిరిజనులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సారవకోట: కుమ్మరిగుంట నుంచి బయల్దేరిన ప్రజలు



నరసన్నపేటలో ఇంటిపై నుంచి బస్సుయాత్రను తిలకిస్తున్న ప్రజలు



వంగపండు ఉష ఆధ్వర్యంలో ప్రజలను అలరిస్తున్న జానపద పాటలు

జన.. జాతర



బస్సుపై వైఎస్సార్‌సీపీ నాయకులు



బహిరంగ సభకు హాజరైన ప్రజలు

- బస్సు యాత్రకు తరలివచ్చిన అశేష ప్రజానీకం
- కిటకిటలాడిన నరసన్నపేట

నరసన్నపేట/పోలాకి/జలుమూరు/సారవకోట: ఎమ్మెల్యే దాసన్న కోట.. నరసన్నపేట జాతరను తలపించింది. ఇసుక వేస్తే రాలనంత జనంతో కిక్కిరిసిపోయింది. ఈ ఊరు.. ఆ ఊరు అని తేడా లేకుండా నియోజకవర్గం మొత్తం ప్రతీ గ్రామం నుంచి కార్యకర్తలు, అభిమానులు సాధికార బస్సు యాత్రకు బుధవారం తరలివచ్చారు. కృష్ణదాస్‌పై ఉన్న తమ అభిమానాన్ని ఈవిధంగా చాటుకున్నారు. బస్సుయాత్ర నరసన్నపేట పోలాకి కూడలికి వచ్చేసరికి జనం జై జగన్ నినాదాలు చేస్తూ తమ మనసులోని ఆనందాన్ని వ్యక్త పరిచారు.

ఘన స్వాగతం

దారి పొడవున సామాజిక సాధికార బస్సుయాత్రకు ఘన స్వాగతం లభించింది. నరసన్నపేట మండలం కిల్లాం, నరసన్నపేట పంచాయతీ దేశవానిపేట, పురుషోత్తనగర్ కాలనీ, ఇందిరానగర్, పల్లిపేట కూడలి వద్ద బస్సు యాత్రకు ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పూలుజల్లి తమ మద్దతు తెలియజేశారు. పోలాకి మండలం ఈదులవలస, ఈదులవలస కూడలిలో భారీ సంఖ్యలో ప్రజలు బస్సు యాత్రకు తమ మద్దతు పలికారు. అలాగే నరసన్నపేట పాత బస్టాండ్, మారుతీ నగర్ కాలనీ కూడళ్ల వద్ద వేలాది మంది బస్సుయాత్రను అనుసరించారు.

ఆకట్టుకున్న ద్విచక్ర వాహన ర్యాలీ

సామాజిక బస్సుయాత్రకు మద్దతుగా మబగాం నుంచి నరసన్నపేట వరకు నాలుగు మండలాల కార్యకర్తలు, అభిమానులు తమ సొంత వాహనాలతో చేపట్టిన ద్విచక్ర వాహన ర్యాలీ ఆకట్టుకుంది. దారి పొడవున జై జగన్, జై దాసన్న, జై వైఎస్సార్ సీపీ నినాదాలు చేస్తూ బస్సుయాత్రకు ముందు సందడిగా కొనసాగింది.

విజయవంతం

నరసన్నపేట మెయిన్ రోడ్డులో లక్ష్మీ టాకీస్ కూడలి వద్ద నిర్వహించిన యాత్ర విజయవంతమైంది. ప్రజలు వెల్లువగా రావడంతో నరసన్నపేటలో రోడ్లన్నీ జనంతో నిండాయి. సారవకోట, జలుమూరు, పోలాకి మండలాల్లో ఉన్న దూర ప్రాంత గ్రామాలతో పాటు మత్స్యకార, గిరిజన గ్రామాల నుంచి అధికంగా ప్రజలు తరలి వచ్చారు. అనంతరం వైఎస్సార్‌సీపీ సాంస్కృతిక విభాగ అధ్యక్షురాలు వంగపండు ఉష నేతృత్వంలో సభ ప్రారంభానికి ముందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులకు అలరించాయి. జగనన్నను ఉద్దేశించి పాడిన పాటలు జనాల్లో ఉత్సాహాన్ని నింపి ఉర్రూతలూగించాయి. కార్యక్రమంలో నరసన్నపేట, పోలాకి, జలుమూరు ఎంపీపీలు ఆరంగి మురళి, ముద్దాడ దమయింతి, వాన గోపి, జెడ్పీటీసీ సభ్యులు చింతు అన్నపూర్ణ, వరుదు నాగేశ్వరి, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు షేక్‌బాజ్జీ, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు ధర్మాన రామదాస్, ధర్మాన రామలింగం నాయుడు, బార్ల వేణుగోపాల్, పార్టీ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి, కణుసు సీతారాం, వరుదు వంశీకృష్ణ, కణిత కృష్ణారావు, జేసీఎస్ కన్వీనర్లు సురంగి నర్సింగరావు, ర్మాన జగన్, కణుత సత్తిబాబు, నక్క తులసీదాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుంపల భాస్కరరావు, పార్టీ నాయకులు కేసీహెచ్‌బీ గుప్త, చింతు రామారావు, రాజాపు అప్పన్న, పొట్నూరు సాయి ప్రసాద్, సదాశివుని కృష్ణ, తంగి మురళి, ముద్దాడ బైరాగినాయుడు, కోట అప్పా రావు, కలగదండు తాతారావు, లండ ఎర్రయ్య, మోజ్జాడ శ్యామలరావు, గెల్లంకి వెంకట రావు, యాళ్ల శ్యామసుందరరావు, బాడాన కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



వేదికపై ఆశీనులైన వైఎస్సార్‌సీపీ నాయకులు



అభివాదం చేస్తున్న ప్రజలు

● కదలిన పల్లెలు



జలుమూరు మండలంలోని అల్లాడ నుంచి తరలి వెళ్తున్న అభిమానులు



నరసన్నపేట: కంబకాయ నుంచి సభకు పయనవుతున్న కార్యకర్తలు

జలుమూరు/నరసన్నపేట/సారవకోట: నరసన్నపేట పట్టణంలో బుధవారం సాయంత్రం జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్రకు నియోజకవర్గంలోని పల్లెలన్నీ కదిలి వెళ్లాయి. యువత ద్విచక్ర వాహనాలతో తరలివెళ్లారు. యాత్రకు ప్రధానంగా వృద్ధులు, మహిళలు ఆటోలతో పయనమయ్యారు. మధ్యాహ్నం 12 గంటల నుంచే ప్రతీ గ్రామంలో పండగ వాతావరణం కనిపించింది.

● అంతా తానై.. తండ్రికి తోడై



సుబ్బారెడ్డితో పాటు ఇతర నాయకులకు యాత్ర ఏర్పాట్లు వివరిస్తున్న కృష్ణ చైతన్య

పోలాకి: వైఎస్సార్‌సీపీ తలపెట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర రెండో విడత నరసన్నపేటలో విజయవంతం కావడంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు స్థానికంగా ఏర్పాట్లు పర్యవేక్షించిన యువ నాయకుడి కృషిని సైతం చెప్పుకోవాలి. ఆయనే వైఎస్సార్‌సీపీ బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య. తండ్రి కృష్ణదాస్ ఎమ్మెల్యేగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా బిజీబిజీగా ఉండడంతో యాత్ర బాధ్యతను పూర్తిగా తాను తీసుకున్నారు. వారం ముందు నుంచే కేడర్‌కు దిశానిర్దేశం చేశారు. ఇదే విషయాన్ని గమనించిన మంత్రి సీదిరి అప్పలరాజు వేదికపై తన ప్రసంగంలో కృష్ణదాస్ కుమారుడు డాక్టర్ బాబు మార్క్ స్పష్టంగా కన్పించిందని కొనియాడారు.

● ఆత్మీయ విందు



ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణికి బొట్టు పెడుతున్న వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ



ధర్మాన పద్మప్రియను పలకరిస్తున్న సుబ్బారెడ్డి

పోలాకి: సామాజిక సాధికార బస్సుయాత్రకు నరసన్నపేట చేరుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులకు మబగాంలోని ధర్మాన కృష్ణదాస్ కుటుంబం ఆత్మీయ విందు ఏర్పాటు చేసింది. పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి, స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, నర్తు రామారావు, కేంద్ర మాజీ మంత్రి కృపారాణితో పాటు పలువురు నేతలు హాజరయ్యారు.

● అన్ని వర్గాలకు న్యాయం: ధర్మాన కృష్ణ చైతన్య



మాట్లాడుతున్న కృష్ణ చైతన్య

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నరసన్నపేట నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగిందని పోలాకి జెడ్పీటీసీ, బీసీ సెల్ జోనల్ కో-ఆర్డినేటర్ ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. నియోజకవర్గంలోని నాయకులకు పొందర, శ్రీశయన, వెలమ కార్పొరేషన్ల చైర్మన్ పదవులు లభించాయని, అలాగే సుడా కార్పొరేషన్ చైర్‌పర్సన్ పదవి సైతం కేటాయించడంతో సామాజిక న్యాయం జరిగిందని వివరించారు. అదేవిధంగా 10 మందికిపైగా ప్రధాన సామాజిక వర్గాలకు చెందిన వారికి డైరెక్టర్ పదవులు లభించాయని గుర్తు చేశారు. బస్సుయాత్రకు పెద్ద ఎత్తున తరలివచ్చిన అన్ని వర్గాలకు ధన్యవాదాలు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



పార్టీలో చేరినవారితో చిరంజీవినాగ్

బూర్జ: మండలంలోని లాభాం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో బుధవారం చేరాయి. పార్టీలో చేరినవారిని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పప్పల వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణమూర్తి, ఏఎంసీ మాజీ చైర్మన్ మామిడి ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- పలు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం



సంక్షేమ పథకాలు వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని డకరవలస, సుభద్రాపురం గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించి, అధికారులతో చర్చించి క్షేత్రస్థాయిలోనే సమస్యలు పరిష్కరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. అనునిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు లావేటి అనిల్‌కుమార్, జీవీ శివానందమూర్తి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, డకరవలస సర్పంచ్ సురవరపు తిరుపతిరావు, కొత్తకోట ఎంపీటీసీ సురవరపు సింహాచలం, సచివాలయాల కో-ఆర్డినేటర్ అత్తులూరి రవికాంత్, వైఎస్సార్‌సీపీ నాయకులు బద్రి రామారావు, ఇల్లాకుల సూర్యప్రకాశరావు, కరణం చిరంజీవి, కరణం గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సుస్థిర పాలన

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుస్థిర పాలన సాధ్యమని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. ఆయన హయాంలో ప్రజలకు నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని పలు గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ప్రజలు, కార్యకర్తలు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఆమదాలవలస: సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న దృశ్యం



పోలాకి: ప్రత్యేకంగా రూపొందించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' పోస్టర్‌ను వైవీ సుబ్బారెడ్డికి అందజేస్తున్న సదాశివుని కృష్ణ



బూర్జ: చీడివలసలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



సరుబుజ్జిలి: మతలబుపేటలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న దృశ్యం



ఆమదాలవలస రూరల్: సైలాడలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న సర్పంచ్ దాసునాయుడు



పొందూరు: రాపాకలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు



కొత్తూరు: ఓండ్రుజోలలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: గొట్టిపల్లిలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి